ప్రత్యక్ష సాక్షి
RNI No.APTEL/2011/38267
తెలుగు దినపత్రిక

## వాసవి సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ గుప్తా

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని

ఆర్యవైశ్య మహాసభ హైదరాబాద్లో జరిగిన సమావేశంలో శ్రీ వాసవి సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతానికి చెందిన కొత్త శ్రీనివాస్ గుప్తా కు నియామక పత్రాన్ని వాసవి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మాంకాళి విజయ్ కుమార్,మరియు మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, అందజేశారు ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ నా యొక్క నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా సంఘం అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్, కు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా మరియు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

సంపుటి : 16 సంచిక : 074 మంగళవారం 29-09-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-






# ఓట్ చోరీకి పాల్పడిన.. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి..

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.. ఇనగాల వెంకట్రాంరెడ్డి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కేంద్ర ఎన్నికల సంఘంలో జరిగిన అంతర్గత కుంభకోణం, సర్ ఓటర్ల జాబితాలో ఏకపక్ష నిర్ణయాలు మరియు అక్రమ మార్పులకు (వోట్ చోరి) పాల్పడిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే పదవి నుండి తొలగించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలో భారీ మహా ధర్నా నిర్వహించా రు..

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ పార్ల మెంట్ సభ్యురాలు కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ లు పల్లె శ్రీనివాస్ గౌడ్, దుద్దిల్ల శ్రీను బాబు అతిధులుగా పాల్గొ న్నారు. స్థానిక ఆర్ట్స్ ఓ సైన్స్ కాలేజ్ ఆడిటోరియం నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ చేపట్టాయి.ఈ సంద ర్భంగా నాయకులు, కార్యకర్తలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్ష వైఖరికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున, మోడీకి హటావో దేశ్ కి బచావో అనే నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి, తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ధర్నా అనంతరం, ఓటర్ల జాబితాలో జరిగిన ఈ అక్రమ మార్పులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్ ని కాంగ్రెస్ నాయకుల బృందం కలిసి అధికారిక వినతిపత్రం అందజేసింది.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గతంలో ఈ భారీ "వోట్ చోరి" ప్రచారంపై లేవనెత్తిన బలమైన నిరసనకు పూర్తి నైతిక విజయం లభిం చిందని, ప్రస్తుత అధికార పక్షమైన బీజేపీకి అనుచిత మైన లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ఎన్నికల యంత్రాం గాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని, మానిప్యులేట్ చేస్తున్నారని మా నాయకులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నిరంతరం హెచ్చరిస్తూనే ఉన్నారు. ఎన్నికల సంఘాన్ని కేవలం ఒకే ఒక్కడి నియంతృ త్వంగా మారుస్తూ, రాష్ట్ర అధికారులను క్రమపద్ధతిలో పక్కనపెట్టి, విస్తృతంగా ఎన్నికల అక్రమాలకు పాల్ప డినట్లు ఇప్పుడు రికార్డుల పరంగా స్పష్టంగా నిరూపిత మైందని, గత 10 నెలలుగా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా,తప్పుడు పద్ధతుల్లో ఓట్ల చేర్పులు, తొలగింపులకు ( సర్) పాల్పడ్డారని మండి పడ్డారు.అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే ఈ భారీ "ఓట్ల దొంగతనం" (వోట్ చోరి) కుట్ర జరిగిందని ధ్వజమెత్తారు. ఈ అక్రమ మార్పులపై సమగ్ర విచారణ జరిపి, ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని మరియు సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో,మాజీ కార్పొ రేటర్ జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, బోడ డిన్న, వీరగంటి రవీందర్, తాడిశెట్టి విద్యాసాగర్, కాంగ్రెస్ సీనియర్ నేత నలబోలా సతీష్, ఎనుమాముల మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, కమలాపూర్ ఏఎంసి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, చైర్మన్, డిసిసి మీడియా ఓ కమ్యూ నికేషన్ కమిటీ మార్క విజయ్ కుమార్, నమిండ్ల శ్రీనివాస్, టీపీసీసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, బత్తిని శ్రీనివాస్, ఐఎన్ టీయూసీ కూర వెంకట్, డాక్టర్ సెల్ అధ్యక్షులు శ్రవణ్, స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గోవిందు శ్వేత, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె.ఆర్. దిలీప్ రాజ్, మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, సేవాదళ్ చైర్మన్ బొచ్చు చందర్, ఓబీసీ సెల్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజ్ ఉల్లా బేగ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలి..

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,.. ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులు పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు పిలుపు నిచ్చారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ ఎఫ్) 90వ వార్షికోత్సవాల సందర్భంగా సోమవారం హనుమకొండలో వేలాది మంది విద్యార్థులతో మహా ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పబ్లిక్ గార్డెన్ నుండి ప్రారంభమైన విద్యార్థి ప్రదర్శన కేయూ క్రాస్ రోడ్ మీదుగా కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియం వరకు కొనసా గింది. అనంతరం యూనివ ర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్స వం బహిరంగ సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 90 ఏండ్ల చరిత్ర ఏ విద్యార్థి సంఘానికి లేదని, స్వాతంత్ర్య ఉద్యమంలో పురుడు పోసు కుని దేశ స్వాతంత్ర్యం, దేశ భద్రత, శాస్త్రీయ విద్య లక్ష్యా లుగా చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు అన్న నినాదం ఏఐఎస్ఎఫ్ ఆవి ర్భావం జరిగిందని తెలిపా రు.కమ్యూనిస్టు భావజాలాన్ని పునికిపుచ్చు కున్న కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్ వారస త్వంతో ఏఐఎస్ఎఫ్ పుట్టిం దని, దేశంలో ప్రథమ విద్యార్థి సంఘం అయిన ఏఐఎస్ఎఫ్ లో నెహ్రూ, అటల్ జీ లాంటి వారు పని చేశారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ఏఐఎస్ఎఫ్ శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడుతున్న దని, ఏఐఎస్ఎఫ్ లో పని చేసిన వారు ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారని చెప్పారు. నేడు విద్యా రంగం పలు సమస్యలను ఎదుర్కొం టున్నదని, విద్యార్థి లోకాన్ని నిర్వీర్యం చేసేలా పాలకుల విధానాలు కొనసాగుతు న్నాయని అన్నారు..

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా రంగంలో కాషాయీకరణ చొప్పిస్తూ విద్యార్థులలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని విమర్శించారు. విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అలాగే విద్యార్థుల నుండి రేపటి నవతరం నాయకులు తయారు కావాలని, అందుకు విద్యా సంస్థలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. వరంగల్ లోని ఆర్ఈసి నుండి ఒకప్పుడు ఎంతో మంది నాయకులు తయారై సమాజా నికి సేవలందించారని గుర్తు చేశారు. విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తే ప్రతి కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జెండా ఎగురాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు కావాలని, భగత్ సింగ్ వారసులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా మహాకవి శ్రీశ్రీ, వివేకానందుడి బోధనలను ఆయన ఉటంకిస్తూ సమాజా న్ని బాగు చేసే ముందు యుగం దూతలుగా విద్యార్థులు ఎదగాలని అన్నారు. ఏఐఎస్ ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కసిరెడ్డి మణికంట రెడ్డి, పుట్టా లక్ష్మణ్,రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్, హనుమ కొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, బాషబోయిన సంతోష్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దిడ్డి పార్థసారథి, ల్యాదెళ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం మార్పులు ఉన్నాయి..

## ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం, జీర్ణోదరణకు శృంగేరి పీఠాధిపతుల అనుమతి..

## ఆలయం ప్రారంభోత్సవానికి రావాలని జగద్గురులను ఆహ్వానించిన మంత్రి..

## పుష్కరాల అనంతరం యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ చేయాలని నిర్ణయం..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలోని శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ, జీర్ణోదరణ శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం మార్పులు ఉన్నాయని శృంగేరి పీఠాధిపతి జగద్గురులు అన్నారు. ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనుల అనుమతి కొరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో శ్రీనివాస్ తో ధర్మపురి అగ్రహారం పెద్దలు సోమవారం శృంగేరి పీఠాధిపతి జగద్గురు స్వాముల వారిని సోమవారం దర్శించుకొని ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి పునరుద్ధరణ కోసం చేపడుతున్న పనులను వివరించారు.



ఈసందర్భంగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ జీర్ణోదరణ కు సంబంధించిన పత్రాలను జగద్గురులకు అందజేశారు. ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ శాస్త్ర, సాంప్రదాయాల ప్రకారం ఉందని నిర్మాణ పనులు ప్రారంభించాలని జగద్గురు స్వాములవారు అనుమతి ఇచ్చినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు ప్రభుత్వం ఇటీవల రూ. 10 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇటీవల భూమి పూజ పనులు నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ పనుల అనుమతి కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శృంగేరి చేరుకున్న బృందం సభ్యులు ఆలయ విస్తరణకు శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం చేపడుతున్న పనులను జగద్గురువులకు వివరించారు. ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం ఉన్నాయని పనులు ప్రారంభించి వచ్చే గోదావరి పుష్కరాల లోపు పూర్తి చేయాలని జగద్గురులు సూచించారు.

ధర్మపురి లోని శ్రీ యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని జగద్గురులు సూచించగా 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాల అనంతరం యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు చేపడతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ గారు జగద్గురువులకు వివరించారు. శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తి అయిన తర్వాత ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని జగద్గురులను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానించారు. మంత్రి గారి ఆహ్వానం మేరకు ఉగ్ర నరసింహ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తానని జగద్గురులు మాట ఇచ్చారు. శ్రీ యోగ నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ పనులను గోదావరి పుష్కరాలు ముగిసిన వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా జగద్గురులు మంత్రి లక్ష్మణ్ కుమార్ గారిని ఆదేశించారు. జగద్గురుల ఆదేశాలతో పుష్కరాల అనంతరం నిధులు మంజూరు చేయించి శ్రీ యోగా నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ పనులు సైతం చేపడతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారికి తీర్థ ప్రసాదాలతో పాటు శేష వస్త్రాలను జగద్గురులు అందజేశారు ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు అనుమతి ఇవ్వడంతో పనులు ఉపందుకోనున్నాయి.

# వసంత వనంలో 'స్వచ్ఛ పార్క్'

## పార్కు పరిశుభ్రతకు వాకర్స్, స్థానికుల శ్రమదానం



ఎమ్. లక్ష్మి ప్రత్యక్ష సాక్షి, (కూకట్‌పల్లి)

పార్కుల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు వసంతనగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. వసంతనగర్ డివిజన్‌లోని అన్ని పార్కుల్లో ప్రతి నెలా ఒక ఆదివారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా వసంత వనం పార్కులో ఆదివారం నిర్వహించిన 'స్వచ్ఛ పార్క్' కార్యక్రమానికి వాకర్స్, స్థానికులు, యువత, మహిళలు, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చెత్త తొలగింపు.. పరిశుభ్రతకు బాట.. పార్కులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని పాల్గొన్న వారు స్వయంగా తొలగించారు. పార్కు పరిసరాలను శుభ్రం చేసి పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. పార్కులో చెత్త పేరుకుపోకుండా మాకినేని ఏకనారాయణ (వినోద్) సొంత ఖర్చుతో నూతన డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేశారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పర్యావరణ పరిరక్షణ.. కార్యక్రమంలో వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, స్థానిక కాలనీ వాసి కిలారు శ్రీనివాసబాబు పాల్గొని శ్రమదాన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని, పార్కుల పరిశుభ్రతను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

నెలకో ఆదివారం.. పార్కుల్లో స్వచ్ఛత.. వసంత వనం పార్కుతో ప్రారంభమైన 'స్వచ్ఛ పార్క్' కార్యక్రమాన్ని డివిజన్ పరిధిలోని ఇతర పార్కులకూ విస్తరించనున్నారు. ప్రతి నెలా ఒక ఆదివారం డివిజన్‌లోని అన్ని పార్కుల్లో శ్రమదానం నిర్వహించి పరిశుభ్రతను కాపాడాలని నిర్ణయించారు. పార్కులను ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రమైన, ఆదర్శవంతమైన ప్రదేశాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యక్రమాలను కొనసాగించనున్నారు.

'మన పార్క్--మన బాధ్యత'.. పార్కు పరిసరాల్లో చెత్త వేయకుండా, డస్ట్‌బిన్‌లను వినియోగిస్తూ పరిశుభ్రతకు సహకరించాలని నిర్వాహకులు స్థానికులకు సూచించారు. 'మన పార్క్--మన బాధ్యత', 'పరిశుభ్రమైన పార్క్--ఆరోగ్యకరమైన సమాజం' అనే నినాదాలతో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. శ్రమదానంలో పాల్గొన్న వాకర్స్, స్థానికులు, యువత, మహిళలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాల సహకార సంఘం 72వ వార్షిక మహాసభ..

యాదవ రావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో సోమవారం రోజున విశాల సహకార సంఘం వార్షిక మహాసభ రైస్ మిల్లు ఆవరణంలో నిర్వహించారు రూ.87.21 లక్షల నికర లాభం.. 3,214 మంది సభ్యులతో కొనసాగుతున్న సంఘం

పోతంగల్‌లోని విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్ 72వ వార్షిక మహాసభ సంఘ రైస్‌మిల్లు ఆవరణలో సంఘ పీఐసీ/అధ్యక్షులు యం.డి. రీయాజోద్దిన్ అధ్యక్షతన నిర్వహించారు. సంఘం 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ లెక్కలు, ఆదాయ--వ్యయాలు, లాభనష్టాలు,ఆస్తులు--బాధ్యతలు, వ్యాపార కార్యకలాపాలు, 2026--27 అంచనా బడ్జెట్ తదితర అంశాలపై మహాసభలో చర్చించారు.రూ.87.21 లక్షల నికర లాభం

2025--26 ఆర్థిక సంవత్సరంలో సంఘం రూ.87.21 లక్షల నికర లాభాన్ని ఆర్జించినట్లు వార్షిక నివేదికలో పేర్కొన్నారు. 2026 మార్చి 31 నాటికి సంఘంలో 3,214 మంది సభ్యులు ఉన్నారు. సంఘం వద్ద వివిధ రకాల పొదుపుల రూపంలో సుమారు రూ.96.90 లక్షలు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.

సభ్యులకు ఆర్థిక సేవలు అందించడంతో పాటు ఉత్పాదక, మార్కెటింగ్ సేవలను కూడా సంఘం కొనసాగిస్తోంది. సభ్యులు తమ



రుణాలను సకాలంలో చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని, దీర్ఘకాలిక రుణాల బకాయిలను వెంటనే చెల్లించాలని సంఘం కోరింది.

ఎరువులు, విత్తనాల విక్రయాల్లో సేవలు 2025--26 సంవత్సరంలో సంఘంలోని నాలుగు విక్రయ కేంద్రాల ద్వారా సభ్యులు, సభ్యేతర రైతులకు సుమారు రూ.969.47 లక్షల విలువైన రసాయనిక ఎరువులను విక్రయించినట్లు నివేదికలో పేర్కొన్నారు. అలాగే సుమారు రూ.24.13 లక్షల విలువైన వరి, సబ్సిడీ విత్తనాలను రైతులకు విక్రయించారు.రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను సకాలంలో అందించడంతో పాటు ధాన్యం కొనుగోలు ద్వారా మార్కెటింగ్ సేవలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పీఐసీ/అధ్యక్షులు యం.డి. రీయాజోద్దిన్, ఇన్‌చార్జి ముఖ్య కార్యనిర్వహణాధికారి పి. శివాజి, సంఘ సిబ్బంది, సభ్యులు, రైతులు తదితరులు, పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర యువజన నేత విష్ణు వర్ధన్ రెడ్డి..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

భారత స్వాతంత్ర్య సమర యోధుడు, అమరవీరుడు షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా సోమవారం హన్మకొండలోని భగత్ సింగ్ విగ్రహానికి కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశం కోసం 23 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ త్యాగం ప్రతి యువతకు స్ఫూర్తిదాయకం. 'ఇంక్విలాబ్ జిందాబాద్' అనే నినాదంతో బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు భగత్ సింగ్. ఆయన ఆశయాలను, దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశం కోసం ప్రాణాల ర్పించిన అమరవీరుల చరిత్రను ఇపుడున్న కేంద్ర ప్రభుత్వం తొక్కిపెడున్నదని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అమరవీరులకు నిజమైన గౌరవం దక్కుతుందని అన్నారు. భగత్ సింగ్ కలలు కన్న అవినీతి



రహిత, బలమైన భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నాయిని






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ను కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిం చడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చేందుకు దోహదపడతా యని పేర్కొ న్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సా హం, అవకాశాలు కల్పించా ల్సిన బాధ్యత అందరిపైనా ఉ ందన్నారు. జిల్లా స్థాయి ఎంపికలు, పోటీల్లో భాగంగా వివిధ క్రీడాంశాల్లో సుమారు 2,000 మంది విద్యార్థి క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా ఎంపికైన క్రీడాకారులు తదుపరి స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందనున్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాల్గొన్న క్రీడాకారులందరికీ భోజన వసతితో పాటు మంచినీటి సౌకర్యాన్ని ప్రత్యేకంగా కల్పిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ప్రశాంత్, హనుమకొండ ఎస్ జి ఎఫ్ ఐ ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసు దేవరావు, అండర్-19 ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, ఫిజికల్ ఎడ్యు కేషన్ టీచర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఏ. ప్రభాకర్ రెడ్డి, మల్యాల దేవేందర్, పి ఈ టి ఏ టీఎస్ సెక్రెటరీ కిషన్ నాయక్, దశ్రునాయక్, శ్యాం ప్రసాద్, టి. రాముడు, ఎస్. పార్థసారథి, మల్లారెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ఎం.ఎ. హకీమ్... ఆర్థిక సాయం, నిత్యావసర కిట్ అందజేత..




యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో సోమవారం రోజున డాక్టర్ హకీమ్ తాత కానుకగా కిట్ అందజేసి మానవత్వం చాటుకున్నారు ప్రముఖ సామాజిక సేవకులు ఎం.ఎ. హకీమ్. గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న విషయం తెలుసుకున్న హకీమ్, వెంటనే స్పందించారు. స్వయంగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద కుటుంబంలో ఆడ బిడ్డ జన్మిస్తే తన వంతు సహాయంగా కిట్ తల్లికి చీర బేబీకి బట్టలు కావలసిన సామాగ్రి ఆర్థిక సహాయం గా అందజేశారు.

ఈ సందర్భంగా ఎం.ఎం. హకీమ్ మాట్లాడుతూ, "ఆపదలో ఉ న్నవారిని ఆదుకోవడం మనందరి బాధ్యత. ఈ చిన్న సహాయం వారికి కొంత ఊరటనిస్తుందని భావిస్తున్నాను. ముందు ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాను" అని అన్నారు. సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు హకీమ్ కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో ఆదుకున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. హకీమ్ చేసిన సేవను గ్రామస్తులు, యువకులు అభినందిస్తున్నారు. ఆపన్నులకు అండగా నిలవడం నిజంగా అభినందనీయమని కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దిక్సూచే బాబా సాహెబ్ అంబేద్కర్..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రతి సోమవారం. నిర్వహించే "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమాన్ని సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శ్రీరాములపల్లి గ్రామ సర్పంచ్ సాల్లూరి శోభన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా సాల్లూరి శోభన్ ,మాట్లాడుతూ సమానత్వం స్వాతంత్రం సోదర భావం ఇదే నా లక్ష్యం అని అంబేద్కర్ చెప్పారు, భారత రాజ్యాంగం విలువలతోటే నేటి సమాజం నడుస్తుంది. అందుకు దిక్సూచే బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

అంబేద్కర్ నామస్మరణ కమిటీ సభ్యులు ప్రజల్లో చైతన్యం నింపేలా ప్రతి సోమవారం సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, వేల్పుల రాజేష్,ఈ నామస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.? అనంతరం నామస్మరణ కమిటీ సభ్యులు గంగాధర మధుసూదన్



మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం..ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రెవెళ్ల సూర్యప్రకాష్,మారంపెల్లి రఘు,చీపెల్లి పోచయ్య, పాస్తం అనిల్,పురాణం సుమన్,పాస్తం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోసోమవారం ఏఐసీసీ పిలుపుహౌహౌటీపీసీసీ ఆదేశాల మేరకుహౌహౌజగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య గారి నేతృత్వంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిహౌహౌజువ్వాడి నర్సింగరావుహౌహౌఆధ్వర్యంలో మెట్‌పల్లిలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుహౌహౌరైసోద్దీన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా పారదర్శకంగా పనిచేయాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత కలిగి ఉందన్నారుహౌహౌఓటర్ల జాబితా సవరణ, ఓటర్ల పేర్ల తొలగింపుహౌహౌఎస్ఐఆర్ వంటి అంశాల్లో పూర్తి పారదర్శకత జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేశారు ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించినట్లు రైసోద్దీన్ తెలిపారుహౌహౌఎన్నికల



వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ బర్ల సూరి కౌన్సిలర్లు బత్తుల నరేష్, గుడికందుల అజయ్ మాసుల ప్రవీణ్ అజీమ్, రెబస్ మహేష్ దావనపెల్లి రాజారాం మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ జాకీర్, లవ్ కుమార్ జెట్టి లక్ష్మణ్ మార్గం కిరణ్ ఉల్లెందుల రమేష్, దానపల్లి గణేష్, పులిమామిడి ప్రవీణ్ కుమాం వెంకటేష్ జలాల రాజగోపాల్హౌహౌబర్ల వంశీ ఫసి షేక్ మమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన పాలకవర్గ సభ్యులు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు రెడ్ క్రాస్ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డిని హనుమకొండ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రజలకు అందిస్తు న్న సేవలు అభినందనీ యమని అన్నారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికి, పేదలు, నిరుపేదలు, రోగులు మరియు అవసరమైన వారికి రెడ్ క్రాస్ మరింత విస్తృతంగా సేవలు అందిం చాలని ఆకాంక్షించారు. రక్త దానం, ఆరోగ్య సేవలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, థలసీమి యా బాధితులకు సహాయం తదితర సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆయన సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్ల ప్పుడూ ఉంటుందని తెలిపా రు. రెడ్ క్రాస్ సొసైటీ పాలక వర్గం మాట్లాడుతూ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచనలు, సహకారంతో హనుమకొండ జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్..డాక్టర్ పి. విజయ చందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు: ఇ. వి. శ్రీనివాస్ రావు, కోశాధికారి: బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గసభ్యులు : బాశెట్టి హరిప్రసాద్, పుల్లూరి వేణు గోపాల్, బిల్లా రమణారెడ్డి, డాక్టర్.సిహెచ్ సంధ్యారాణి, డాక్టర్. నల్ల సురేందర్ రెడ్డి, డాక్టర్. గొట్టిముక్కల శ్రీలక్ష్మి, ప్రొఫెసర్. సుంకరి జ్యోతి, కొక్కిరాల రాకేష్ పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి..

ప్రత్యక్ష సాక్షి కల్వకుర్తి

వర్షాకాలంలో పంటలు సాగు చేసి తీవ్ర వర్షాభావంతో పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ గండోజు గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎల్నీనో ప్రభావంతో ఈ సంవత్సరం సరైన సమయంలో వర్షం కొరియాకపోవడంతో అన్నదాతలు సాగుచేసిన పత్తి, మొక్కజొన్న, కంది, జొన్న తదితర పంటలు తీవ్ర ఎండలకు ఎండిపోయాయని దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. దేశంలో 70 శాతం మంది వ్యవసాయం రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని గండోజు గంగాధర్ కోరారు.



# డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి..

## తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షులు.. మర్రి యాదవ రెడ్డి



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుంది. పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ, అంటే డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, ఏదైనా గ్రాడ్యుయే షన్ పూర్తి చేసిన వారు, 2019 నవంబర్ 1వ తేదీ నాటికి 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు అర్హులు. చాలా మందికి తెలియదు, ఇంతకు ముందు ఉన్న ఓటు ఇప్పుడు చెల్లదు. కావున ప్రతి ఒక్కరూ కొత్తగా మళ్ళీ నమోదు చేసుకోవాలి. ఇది తప్పనిసరి గమనించాలి. మన ఉపాధ్యాయులు, పట్ట భద్రులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మనకు ఒక బలమైన గొంతుక కావాలి. శాసన మండలిలో మన సమస్యలను వినిపించే వ్యక్తిని ఎన్నుకోవాలంటే ముందు మనం ఓటరుగా నమోదు కావాలి. కాబట్టి నేను టీజీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మీ పరిధిలో ఉన్న పట్టభద్రులం దరినీ, మీ మిత్రులను, మీ బంధువులను, మీ గ్రామంలో ఉన్న యువతను చైతన్య పరచండి. ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకునేలా చేయండి. ఓటు నమోదుకు కావలసింది డిగ్రీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, ఫోటో. ఆన్ లైన్ లో కూడా చేసుకోవచ్చు. చివరి తేదీ లోపు ప్రతి ఒక్కరూ నమోదు చేసు కోవాలని మరి యాదవ రెడ్డి మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నట్లు తెలిపారు

# 40వ డివిజన్లో మొక్కల పంపిణీ..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

పచ్చదనం ఉన్న ప్రాంతాలు ఆహ్లాదంకరంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలు జీవిస్తారని 40 డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు సోమవారం రోజున వరంగల్ మహానగర పాలక సంస్థ ఆర్టికల్చర్ విభాగం ద్వారా వచ్చిన పండ్లు పూల మొక్కలను ప్రజలకు పంపిణీ చేసినారు మొక్కలు నాటడం వలన తమ ఇండ్లలో పచ్చదనం ఏర్పడి ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని దాంతోపాటు పండ్లు పూలు లభిస్తాయని దీనివల్ల మన ఇంటి అవసరాలకు ఉపయోగించుకొని మిగతా వాటిని విక్రయించి ఆర్థికంగా బలపడవచ్చన్నారు మొక్కలు ఎక్కువగా నాటడం వలన వర్షాలు బాగా కురవడం వలన పాడి పంటలుఅభివృద్ధి చెందుతుందన్నారు హార్టికల్చర్ అసిస్టెంట్ అనుహ మాట్లాడుతూ డివిజన్లోని ప్రజలకు ఆసక్తికరమైన పండ్ల పూల మొక్కలను పంపిణీ చేస్తున్నామని ఎవరైతే మొక్కలు తీసుకెళ్లినవారు వాటిని సంరక్షించి వాటి ద్వారా వచ్చు పండ్లు పూలను తమ అవసరాలకు వినియోగించుకోవాలన్నారు ఇట్టి మొక్కల పంపిణీ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ అనుహ నాయకులు మరుపల్ల గౌతం ఆర్పి హనుమకొండ హిమబిందు నాయకురాళ్లు ఉల్లి కవిత గాడి పెల్లి పద్మ కనుకుంట్ల స్వరూప మరుపల్ల ఏలేంద్ర ముత్తినేని రజిత కుడికాల స్వరూప రాణి మరుపల్ల దీపిక అన్న దమయంతి అన్న జయ మరుపల్ల అనూష కోరే సరోజన గుడిమల్ల ఉదయ అంకం సరిత గుడిమల్ల చంద్రకళ నామని భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

3లో

# ఈ పండ్లు మీకు ఎక్కడ కనిపించినా సరే.. విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి..

## మార్కెట్ ఈ కాయలు ఎక్కడ కనిపించినా సరే..

# విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి..

మార్కెట్‌లో మీరు అనేక రకాల కూరగాయలను చూస్తుంటారు. వాటిల్లో చౌ చౌ కూడా ఒకటి. వీటినే కయోట్ స్క్వాష్ అని కూడా పిలుస్తారు. తెలుగులో సీమ వంకాయలని అంటారు. ఇవి చూసేందుకు ఒక రకమైన జామకాయలను పోలి ఉంటాయి. అయితే ఇది కూరగాయ రకానికి చెందినది. దీన్ని కూరగా చేసుకుని తింటారు. ఇందులో అనేక పోషకాలు ఉంటాయి. ఈ క్రమంలోనే సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. 1 కప్పు ఉడకబెట్టిన సీమ వంకాయలను తింటే సుమారుగా 39 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 9 గ్రాములు, ప్రోటీన్లు 2 గ్రాములు, కొవ్వు 0.5 గ్రాములు, ఫైబర్ 4 గ్రాములు లభిస్తాయి. అలాగే వీటిలో విటమిన్లు బి9, సి, కె, బి6, మాంగనీస్, కాపర్, జింక్, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్, ఫాస్ఫరస్, క్యాల్షియం కూడా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి.

**గుండె ఆరోగ్యానికి..:** సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ముఖ్యంగా విటమిన్ సి లభిస్తుంది. ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు కూడా వీటిల్లో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. తరచూ వీటిని తింటుంటే క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. బీపీ నియంత్రణలోకి వస్తుంది. వీటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చూస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉంటే..:** సీమ వంకాయల్లో పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల



వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేసే విషయం. వీటిని తినడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. సీమవంకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. సాధారణ జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు.

**బరువు తగ్గేందుకు..:** సీమ వంకాయల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగాఫైబర్ అధికంగా ఉంటుంది.అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు సీమ వంకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. వీటిని తింటే గర్భిణీలకు సైతం ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ కాయల్లో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇదిగర్భంలో ఉన్నశిశువుఎదుగుదలకు సహాయపడుతుంది. కనుక గర్భిణీలు వీటిని తరచూ తినాలి. ఈ కాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు చాలా శక్తివంతంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# వర్షాకాలం నీరు తాగడం లేదా?

వర్షాకాలంలో సాధారణంగా దాహం చాలా తక్కువగా ఉంటుంది. దీంతో చాలా మంది నీరు తక్కువగా తాగుతారు. అయితే ఈ అలవాటును వెంటనే మార్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. దాహం వేయకుండా నీరు తాగే అలవాటు ఆరోగ్యాన్ని కాపాడుతుందని సూచిస్తున్నారు. వర్షాకాలంలో తాగే నీటి పరిమాణం తగ్గితే అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందనీ చెబుతున్నారు.

మలబద్ధకం : శరీరంలో తగినంత నీరు లేకపోతే మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇందుకు సరైన మందులు సకాలంలో తీసుకోకపోతే, మూలశంక వంటి వ్యాధులు వస్తాయి.

అంతే కాదు వర్షాకాలంలో తక్కువ నీరు తాగడం వల్ల జీర్ణ సమస్యలు కూడా వస్తాయి.

శరీర బలహీనత : ప్రతిరోజూ ఉత్సాహంగా పనిచేయాలంటే శరీరానికి తగినంత శక్తి అవసరం. దీనికోసం క్రమం తప్పకుండా నీరు తాగడం చాలా అవసరం.లేకపోతే చిన్న చిన్న పనులుచేసినాత్వరగా అలసిపోతారు.

మూత్రపిండాల సమస్యలు : సాధారణంగా మూత్రపిండాలు మన శరీరం నుంచి విషాన్ని తొలగించడానికి సహాయపడతాయి. కానీ శరీరంలో నీటి కొరత ఉంటే, అది మూత్రపిండాల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

చర్మ సమస్యలు : ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. శరీరంలో నీటి శాతం తగినంతగా లేనప్పుడు చర్మం దాని మెరుపును కోల్పోతుంది. ముఖంలో ప్రకాశం కూడా తగ్గుతుంది. దీనితో పాటు మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యలు కూడా ప్రారంభమవుతాయి. తగినంత నీరు తాగే అలవాటు చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. అదేవిధంగా చర్మం పొడిబారడం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

మూత్ర నాళ ఇన్ఫెక్షన్లు : శరీరంలో నీటి స్థాయి తగ్గితే మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోజుకు కనీసం 3 లీటర్ల నీరు తాగాలి. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, ఎక్కువ నీరు తాగాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మ్యాచింగ్ అదుర్స్ కదూ!



మహిళల అలంకరణలో మ్యాచింగ్‌ది ప్రత్యేకస్థానం. వేసుకున్న దుస్తుల రంగు, డిజైన్‌కి సరిపోయే ఆభరణాలు, గాజులు, బొట్టు, బ్యాగు,చెప్పులు.. ఇలా ఒక్కటేమిటి ప్రతీది మ్యాచింగ్ ఉండేలా ప్లాన్ చేసుకుంటారు ఫ్యాషన్ ప్రియులు. పెళ్లిళ్లు, వ్రతాలుఅనగానే ముందుగా మదిలో మెదిలేది అందమైన దుస్తులు, వాటికి సరిపోయే ఆభరణాలే! కానీ అన్నిసార్లూ అన్ని దుస్తులకు సరిపోయే నగలను ఎంచుకునే వీలు కుదరదు. అలాంటి ఇబ్బంది లేకుండా దుస్తులపైనే ఆభరణాలను జోడించిన ప్రత్యేక డిజైన్లు మార్కెట్లోకి వచ్చేశాయి. ప్రత్యేకంగా అలంకరించుకునే పనిలేకుండా దుస్తులతోపాటే ఒంటిమీద ఒదిగిపోయే ఈ డిజైనర్ ఆభరణాల విశేషాలేంటో తెలుసుకుందాం.. ఈ డిజైనర్‌వేర్ జువెలరీ సంప్రదాయ, సమకాలీన వస్త్రాలను ఆకర్షణీయంగా మార్చడమే కాక, ధరించే వారి సౌలభ్యాన్ని కూడా పెంచుతున్నాయి. ఆధునిక మగువలను ఆకర్షించేలా డిజైనర్లు దుస్తులపైనే ఆభరణాల్లా కనిపించేలా ప్రత్యేక డిజైన్లను రూపొందిస్తున్నారు. లెహెంగాలు, చీరలు, అనార్కలీ సూట్లు, ఇండో–వెస్ట్రన్ గౌన్లు వంటి వాటిపై మెటల్ బీడ్స్, కుందన్ రాళ్లు, ముత్యాలు, సీక్విన్స్, జరీ వర్క్ వంటి వాటిని ఉపయోగించి అందమైన ఆభరణాల రూపాన్ని సృష్టిస్తున్నారు. వీటిని ధరించినప్పుడు, సాధారణ స్టడ్స్, డెలికేట్ బ్రాస్‌లెట్స్ ఉంటే చాలు, భారీ ఆభరణాల అవసరం లేదు. వాయిలా, కల్కి ఫ్యాషన్ వంటి బ్రాండ్లు ఈ డిజైనర్ దుస్తులను ఎక్కువగా తయారుచేస్తున్నాయి. వీరి కలెక్షన్స్‌లో కనిపించే కుందన్, పెర్ల్, ఆక్సిడైజ్డ్ మెటల్ డిజైన్లు సంప్రదాయ వస్త్రాలకు రాజసాన్ని జోడిస్తున్నాయి. వీటిని చాలామంది వెడ్డింగ్‌వేర్‌గా ఎంచుకుంటున్నారు. ఆధునిక ఇండో–వెస్ట్రన్ గౌన్లు, జంప్‌సూట్స్, కాక్‌టెయిల్ డ్రెస్‌లలో కూడా ఈ డిజైన్ల ప్రభావం ఎక్కువగానే ఉంది. మీరూ ఓసారి ట్రై చేసి చూడండి మరీ!

## ఈ పండ్లు మీకు ఎక్కడ కనిపించినా సరే..

# విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి..

సూపర్ మార్కెట్‌లలో లేదా బయట పండ్ల దుకాణాల్లో మనకు అప్పుడప్పుడు కొన్ని చిత్రమైన పండ్లు దర్శనమిస్తుంటాయి. అలాంటి పండ్లలో మాంగోస్టీన్ పండ్లు కూడా ఒకటి చూసేందుకు పత్తికాయల ఆకారంలో ఉంటాయి. లోపలంతా తెల్లని గుజ్జు మెత్తగా క్రీమ్‌లాగా ఉంటుంది. ఇది తియ్యని, పుల్లని రుచిని కలిగి ఉంటుంది. అయితే ఈ పండ్లను చాలా మంది చూసి ఉండరు. కానీ మనకు అప్పుడప్పుడు కనిపిస్తుంటాయి. వాస్తవానికి ఈ పండ్లను పోషకాలకు గనిగా చెబుతారు. ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. ఈ పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఈ పండ్లలో ఉంటాయి. కనుక ఈ పండ్లు కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వీటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని అంటున్నారు.

సీజనల్ వ్యాధులకు చెక్..: మాంగోస్టీన్ పండ్లలో జాంతోన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంక వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ పండ్లలో ఉండే జాంతోన్స్, ఆల్ఫా మాంగోస్టిన్ అనే సమ్మేళనాలు యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల శరీరం లోపల, బయట ఉండే వాపులను తగ్గించుకోవచ్చు. గుండె జబ్బులు, క్యాన్సర్, ఆర్థరైటిస్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. మాంగోస్టీన్ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీని వల్ల శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలు రాకుండా చూస్తుంది. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

గుండె ఆరోగ్యానికి..: ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు గుండె ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. ఈ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ లెవల్స్, ట్రై గ్లిజరైడ్స్ స్థాయిలు తగ్గుతాయి. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల



రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. ఈ పండ్లలో పొటాషియం కూడా అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ తగ్గేలా చేస్తుంది. అందువల్ల హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు ఈ పండ్లను తరచూ తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక బరువు తగ్గాలనుకునే వారు రోజూ ఈ పండ్లను తినాలి.

క్యాన్సర్ రాదు..: మాంగోస్టీన్ పండ్లలో ఉండే జాంతోన్స్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ క్యాన్సర్ గుణాలను సైతం కలిగి ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో తేలింది. ఈ పండ్లను తింటుంటే క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. దీని వల్ల పలు రకాల క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని రక్షిస్తాయి. వాపులకు గురికాకుండా చూస్తాయి. మొటిమలు, గజ్జి, తామర వంటి చర్మ సమస్యలు నయమవుతాయి. ఈ పండ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉంటాయి కనుక వీటిని తింటే ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ఇలా ఈ పండ్లను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# జామతో ప్రయోజనాలు జమ



ఈ కాలం విరివిగా దొరికే జామకాయలను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయి. అయితే రోజుకు ఎంత మోతాదులో వీటిని తినాలి? అనే దానిపై చాలామందికి స్పష్టత లేదు. పోషకాహార నిపుణుల సలహా ప్రకారం రోజుకి 100 గ్రాముల జామ కాయలు లేదా పండ్లను తినవచ్చు. అంతకు మించితే జీర్ణ సమస్యలు వస్తాయి. మితంగా జామకాయలను తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి.

దయాబెటిస్ ఉన్నవారికి..: జామకాయలు లేదా పండ్లు పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే పోషకాహార లోపం తగ్గుతుంది. ఈ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తుంది. రోగాలు రాకుండా చూస్తుంది. జామ పండ్లను తినడం వల్ల ఫైబర్ అధికంగా లభిస్తుంది. దీని వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. షుగర్‌తో బాధపడేవారికి జామ కాయలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తింటే షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ఈ కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. పైగా ఈ కాయల్లో ఉండే ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి.

గుండె ఆరోగ్యానికి.. : జామకాయల్లో పొటాషియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తపోటుని నియంత్రిస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా వీటిని తింటే చర్మ ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. ఆక్సీకిరణ ఒత్తిడి తగ్గి, వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం యవ్వనంగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. జామకాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ కాయలను తింటే గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి.

రోగ నిరోధక వ్యవస్థకు..: జామకాయలను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచిఉపశమనం లభిస్తుంది.జామకాయలను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. గులాబి రంగులో ఉండే జామకాయల్లో విటమిన్ ఎ అధికంగా లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

# తడి వేళ.. పొడిగా ఉంచుదాం!

వానాకాలం వచ్చిందంటే.. పెద్దల సంగతేమో కానీ, పసిపిల్లలకు మాత్రం పరీక్షే! హాయిగా అమ్మ ఒడిలో ఆడుకోవాల్సిన చిన్నారులు వాతావరణ మార్పుల వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతుంటారు. వాతావరణంలో తేమ, పొడిబారని దుస్తుల కారణంగా వారి శరీరంపై దద్దుర్లు తలెత్తుతాయి. కొందరు చిన్నారుల్లో శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. ఈ సమయంలో తల్లిదండ్రులు తమ చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వానాకాలంలో పిల్లలు వెచ్చగా, హాయిగా గడపాలంటే ఈ కింది జాగ్రత్తలు తప్పక పాటించాల్సిందే.. వానాకాలంలో చిన్నారులకు రెండుపూటలా స్నానం చేయించాలనే ఆరాటం వద్దు. ఇలా రెండు పూటలా స్నానం చేయిస్తే చర్మంపై ఉండే సహజ నూనెలు తొలగిపోయి.. చర్మం పొడిబారుతుంది. రోజుకు ఒకసారి గోరువెచ్చని నీటితో తక్కువ సమయం స్నానం చేయించండి. సబ్బు రుద్దేయకుండా.. సహజ ఉత్పత్తులతో స్నానం చేయిస్తే మంచిది. క్రీములు వాడటం వల్ల చర్మ రంధ్రాలు మూసుకుపోయి, బిడ్డ ఇబ్బందిపడతాడు. వాటికి బదులుగా నెయ్యి, బాదం నూనె, ఆలివ్ అయిల్ లాంటి వాటిని తక్కువ మోతాదులో అప్లయ్ చేయండి. ఇలా చేయడం వల్ల బిడ్డ చర్మం మృదువుగా తయారవుతుంది. వానాకాలంలో పిల్లలకు వాడే టవల్స్, దుస్తులు బ్యాక్టీరియాకు



ఆవాసాలుగా ఉంటాయి. వాటినుంచి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడేందుకు సురక్షితమైన లాండ్రీ వాష్‌నే వాడాలి. వాటిని సూర్యరశ్మిలో ఆరబెట్టడం వల్ల తాజాగా ఉండటంతో పాటు క్రిమిరహితంగా మారుతాయి. తడి కారణంగా డైపర్ మార్చిన తర్వాత కూడా చర్మం ముడతల్లో కొంత తేమ మిగిలే ఉంటుంది. కొత్త డైపర్ వేసేముందు బిడ్డ చర్మాన్ని సున్నితంగా తుడిచి పూర్తిగా పొడిగా మారిన తరువాత వేయాలి. లేదంటే తడి ప్రదేశంలో దద్దుర్లు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ఒకవేళ దద్దుర్లు వచ్చినా జింక్ ఆక్సైడ్ ఉన్న సహజ పదార్థాలతో కూడిన డైపర్ రాష్ క్రిమ్ వాడటం మంచిది.

# రోడ్ల పనుల్లో టైం బాండ్.. అభివృద్ధిలో రాజీ లేదు..

## పనుల్లో నాణ్యత లోపం చేస్తే.. కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు..

## పనిలేని పసలేని.. ప్రతిపక్ష నేతల మాటలను నమ్మే పరిస్థితిలో పశ్చిమ ప్రజలు లేరు.. ఎమ్మెల్యే నాయిని



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రణాళి కాబద్ధంగా చేపట్టి, నిర్ణీత గడువులో పూర్తి చేయిస్తున్నా మని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. 5వ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ప్రతిరోజూ రెండు డివిజన్లలో రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేస్తూ, ప్రారం భించిన పనులకు కాంట్రాక్టర్లు, అధికారులకు స్పష్టమైన టైం బాండ్ విధిస్తున్నామని తెలి పారు. నిర్ణయించిన గడువు లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశిస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఏ డివిజన్‌లో ఎవరు ఉన్నారు, ఏ పార్టీకి చెందిన వారు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో సమానంగా అభివృద్ధి పనులు చేపడు తున్నాం. ఇప్పటివరకు చేపట్టిన రోడ్డు పనుల్లో 80 నుంచి 85 శాతం వరకు పూర్తయ్యాయి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మిగిలిన రోడ్ల పనుల్లో కొంత భాగాన్ని ప్రస్తుతం తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించి నట్లు తెలిపారు. వరంగల్ నగరంలో భారీ స్థాయిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కానున్న నేపథ్యంలో ఇప్పుడు కొత్త రోడ్లు వేసి, కొద్ది కాలానికే డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్ల కోసం వాటిని మళ్లీ తవ్వాల్సిన పరిస్థితి రాకూ డదన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వరంగల్ నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు ముందుకు వస్తున్నా యని, టెండర్ ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రెండు మూడు నెలల ఆలస్యాన్ని ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులపై విమర్శలు చేసే వారు ముందుగా ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పనులను పరిశీలించాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల మధ్య జరుగుతున్న అభివృద్ధి, స్థానికంగా పూర్తి చేసిన పనులే తమ పనితీరుకు సమాధాన మని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో, స్థానిక 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కరుణ శ్రీ, మహిళా నాయకులు అనిత,అహల్య, రాణి, స్వప్నలతో పాటుగా, డివిజన్ కాంగ్రెస్ నేతలు సురేందర్ లక్ష్మీనారాయణ, మోషన్, మీనయ్య శ్రవణ్ ప్రజాప్ర తినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేటలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

## నూతనంగా ఎన్నికైన నాయకులకు సన్మాన కార్యక్రమం..



ప్రత్యక్షసాక్షి, వేములవాడ

కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. పార్టీని బలోపేతం చేయడం, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వాటి ప్రయోజనాలను తెలియజేయాలని నాయకులు సూచించారు. ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించి, సభను విజయవంతం చేయాలని నిర్ణయించారు. అనంతరం కోనరావుపేట వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్ ) డైరెక్టర్‌గా ఎన్నికైన నాలుక సత్యం గారిని శాలువాతో సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి తన వంతు గా కృషి చేస్తానని నాలుగు సత్యం గారు తెలుపడం జరిగింది. అలాగే వెంకట్రావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ సెక్రటరీ జోరేగా వెంకటేశంను శాలువాలతో సన్మానించారు. నూతన నాయకులు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి దేవదాసు, మంతెన మల్లేశం, చెరుకుపల్లి నరసింహారెడ్డి, చెరుకుపల్లి మాధవరెడ్డి, చెరుకుపల్లి భీమ్‌రెడ్డి, కుమ్మరి మల్లయ్య, నాలుక వేణు, మేకల భూమయ్య, కుమ్మరి రవి, కుమ్మరి దేవయ్య, ప్రేమ్ బాబు, ప్రశాంత్, మహేష్, తిరుపతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం







ప్రత్యక్ష సాక్షి వేములవాడ, సోయినేని శ్రీహరి

గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి సహకారంతో నూతనంగా ఏర్పడిన పిఎసిఎస్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై పాలకవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతుల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి కోసం దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది అని గౌరవ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు రైతులు బాగుంటేనే గ్రామాలు,పట్టణాలు అభివృద్ధి చెందుతాయనే ముఖ్య ఉద్దేశంతో సహకార సంఘాలు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన సమయంలో సహకారం అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎంతో ముఖ్యమైనవని రైతులకు రుణాలు,ఎరువులు, విత్తనాలు తదితర అవసరాలను సకాలంలో అందిస్తూ వారికి అండగా సహకార సంఘాలు నిలవాలి అని రైతుల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు మన సహకార సంఘం పరిధిలోని 22 గ్రామాల లో ఉన్న రైతులకు ఏ సమస్య వచ్చినా వారి పక్షాన పాలకవర్గ సభ్యుల నిలబడి,సాధ్యమైనంత వరకు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి అని సహకార సంఘం సభ్యులకు,రైతులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని పుల్కం రాజు అన్నారు. సహకార సంఘం సభ్యులందరూ ఐక్యంగా పనిచేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని,తద్వారా రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకరావచ్చు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,ఆత్మ కమిటీ చైర్మన్,ముస్కు ముకుందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్,కౌన్సిలర్ కొండ రాజశేఖర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్,ూూజూ కార్యదర్శి, అధికారులు,రైతు సంఘాల సభ్యులు,పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం అందించిన బాస మానస గోవర్ధన్ దంపతులు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోసోమవారం హైదరాబాదులో నివాసం ఉంటున్న మెట్ పల్లి వాస్తవ్యులు శ్రీమతి బాస మానస గోవర్ధన్ దంపతులు అక్షరాల ఇరవై ఐదు వేల ఒక వంద పదహారు రూపాయలు 25,116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో శాశ్వత సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ శక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఅనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ సహాయ కార్యదర్శి గంగుల ప్రసాద్ ప్రచార కార్యదర్శి గజం రవి ద్యావనపల్లి గణేష్,కార్యవర్గ సభ్యులు గురూడు హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడుతరు..

## జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని

తెలంగాణ రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలకు అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డి నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారని భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురికి చెందిన బుర్ల వెంకటేష్, కొండ వెంకటేష్, లక్కెపూర్ గ్రామానికి చెందిన మంథని బన్నీ పాల్ లు మంథని నుంచి సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వరకు చేపట్టిన పాదయాత్రను మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో కలిసి జక్కు హర్షిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని, అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రంతో పాటు మంథనిలో నియంత పాలన పోవాలని కోరుతూ యువకులు గొప్పగా ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులు మాట్లాడే అవకాశం కూడా కల్పించడం లేదని, ప్రతిపక్షాలు ఎవరికి ఆటంకం కల్గించకపోయినా ఇక్కడ మాత్రం నియంత పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు..

ప్రతిపక్ష నాయకులు గొంతువిప్పితే పోలీస్ నిర్బంధాలు దాడులు చేస్తున్నారని వారు అన్నారు. ప్రజలు మేల్కోవాలని, యువతలో చైతన్యం రావాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంథనిలో ఎమ్మెల్యేగా బహుజన బిడ్డ పుట్ట మధన్న గెలువడం ఖాయమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజావంచన పాలన చేస్తున్నారని, ఈ పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని యువకులు ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేలా చేపట్టిన పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గట్టయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ ఉపసర్పంచి పుప్పాల భాగ్యలక్ష్మి తిరుపతి, మున్సిపల్ మూడోవాడు కౌన్సిలర్ రాజు గౌడ్, మాజీ వార్డ్ నెంబర్లు కొత్త బాలయ్య, బడికెల శీను, మైనార్టీ నాయకులు ఎస్.కె యాకూబ్, జావిద్,ఖలీల్,పోలు కనకరాజు, రాజేశం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ప్యారడైజ్ సినిమా చూసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దంపతులు..



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని

మా నీళ్లు మా నిధులు మా ఉద్యోగాల కోసం ఆనాడు తెలంగాణ ఉద్యమం ఎలా సాగిందో అదే తరహాలో ఒక జాతి గుర్తింపు కోసం జరిగిన పోరాటాన్ని చూపించిన ప్యారడైజ్ సినిమా ఉద్యమ స్పూర్తిని చాటిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం రాత్రి గోదావరిఖనిలోని రాజేష్ టాకీస్‌లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ తో పాటు మంథని మున్సిపల్ 3.వ వార్డు కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్ మరియు పలువురు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తో ఆయన ప్యారడైజ్ సినిమాను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరిఖనికి చెందిన సింగరేణి బిడ్డ ఓదెల శ్రీకాంత్ తీసిన ఈ సినిమా అద్భుతంగా సమాజానికి ఒక సందేశం ఇస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం ఏ విధంగా కొనసాగిందో, అదే విధంగా మాకు గుర్తింపు కావాలని చేసిన పోరాటాన్ని ఈ సినిమా ద్వారా చూపించారన్నారు., ఈ దేశంలో పుట్టిన బిడ్డలుగా గుర్తింపు లేని అనేక మంది ఉన్నారని, ఇప్పటి వరకు కూడా కొన్ని ప్రాంతాలల్లో గుర్తింపు కోసం ఎదురు చూస్తున్నారని, కొండల్లో కోనల్లో గిరిజన బిడ్డలు, ఇంకా కూడా గుర్తింపు లేకుంటా ఉన్నటువంటి పరిస్థితులు ఈ సమాజానికి చాలాగా తెలియదన్నారు. దేశంలో గుర్తింపు లేకున్న వాళ్ల కోసం దేశంలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులు గుర్తించాలని సూచించారు. ఈ సినిమాలో మాజీ సీఎం కేసీఆర్ ఎలాగైతే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి మలిదశ ఉద్యంలో తెలంగాణ సాధించుకున్నారని గుర్తు చేశారు. శ్రీకాంత్ ఓదెల గొప్ప డైరెక్టర్‌గా ఎదుగాలని, సింగరేణి బిడ్డగా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్తూ ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




# వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమరయ్య పేరు నామకరణం చేయాలని ఎంపీడీవోకి వినతి..




డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణ ఎంపీడీవో కార్యాలయం ప్రజావాణి లోసోమవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పేరు నామకరణం చేయాలని కురుమ సంఘం నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో ఉన్నత అధికారులకు వినతి పత్రం అందించారు..

అనంతరం కురుమ సంఘం నాయకులు కోట రమేష్ మాట్లాడుతూ వరంగల్లో అంతర్జాతీయ విమానాశ్రయానికి తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని ఆయన నిజం నిరంకుశ పాలనలో వ్యతిరేకంగా ఎదిరించిహాహాతొలి తూటాలకు ఎదురొడ్డి తెలంగాణ తొలి అమరుడైన వారి పేరు పెట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘహాహారాష్ట్ర నాయకులు కోట రమేష్ కోట నర్సింలు గడ్డం మల్లేష్ కోట కుమార్ ముద్దుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీ టీచర్ల, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయం

## జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ శివనగర్లో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో సోమవారం రోజున అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లను సత్కారం చేసిన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా మహిళా మోర్చా నాయకురాలు మార్తా ఉ షారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్ మిలన్ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హాజరయ్యారు కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఇంచార్జి సిరికొండ కవిత, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు టేకుమట్ల రేణుక, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివనగర్లోని అంగన్వాడీ కేంద్రం టీచర్లు, ఆయా వర్కర్ల సేవలను అభినందిస్తూ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ వారిని శాలువాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ. నిరంతరం చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్య కోసం పాటుపడుతున్న అంగన్వాడీ సిబ్బందికి ప్రధాని మోదీ పంపిన ప్రత్యేక అభినందనలు తెలిపి వారిని గౌరవించారు. అలాగే గర్భిణులు,బాలింతలు మరియు పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సరైన పోషకాహారం యొక్క ఆవశ్యకతపై స్థానికులకు అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు ఆర్థిక నిధులు, పోషకాహార సహాయం, మరియు మౌలిక వసతుల పెంపుదలకు అవసరమైన పరికరాలను అందిస్తుంది. ఇది ఒక కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత పథకం అని,. అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా గంట రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి రేపల్లె స్వర్ణజ, మహిళా మోర్చా జిల్లా ఉ పాధ్యక్షురాలు శెట్టి స్రవంతి, మహిళా నాయకులు తోట సాగరిక, జారతి దేవక్క, స్వరూప, లావణ్య, బిజెపి జిల్లా నాయకులు బైరి శ్యాంసుందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మదాసు రాజు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, మండల నాయకులు బోడకుంట్ల శివశంకర్, టీవీ ఎల్ ఎన్ శ్రీనివాస్, పోశాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com